



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 24 మే 2025 పేజీలు 9

## నగర అభివృద్ధికి

# నిధులు విడుదల చేయాలి



## కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగర అభివృఎద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హిమాయత్ నగర్ డివిజన్లోని భగీకాన బస్తీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను గతంలో హిమాయత్ నగర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేశారని అన్నారు. తనకు నియోజకవర్గంలో ప్రజలను కలుసుకోవడం, నూతన నిర్మాణాలను పరిశీలించడం అలవాటు అని అన్నారు. ఇక్కడ ప్రజలు తనకు సుపరిచితులని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి సంవత్సరంన్నర గడిచిన మంచి నీళ్లు, డ్రైనేజీ ,విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతులను కల్పించలేక పోతుందని అన్నారు. గచ్చిబౌలి ,మాదాపూర్, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాలను కాకుండా పాత నగరంలో ఉన్న బస్తీలను కూడా పట్టించుకోవాలని కోరారు. అంతేకాకుండా రాహుల్ గాంధీ సైనికులను విమర్శించడం తగదన్నారు. రాజకీయంగా ప్రజాక్షేత్రంలో తలపడేందుకు తాము సిద్ధమని, కానీ దేశ సమగ్రతకు భంగం వాటిల్లేలా మాట్లాడితే సహించమని అన్నారు. కవిత ,కేటీఆర్ కు రాసిన లెటర్ ఒక కూతురు తండ్రికి రాసిన ఉత్తరంలా చూస్తున్నానని అన్నారు. దీనిని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని, త్వరలో తాను మీడియా సమావేశంలో సమగ్ర వివరాలను వెల్లడిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి, పందిళ్ళ ప్రసాద్, నర్సింగ్ ముదిరాజు, కేశబోయిన శ్రీధర్ ,మల్లేష్ ,సుధాకర్ ,నర్సింగ్ గౌడ్ , జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన



కాప్రా, మేజర్ న్యూస్: మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు, బండబావి ప్రాంతం సందర్శించి మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరిదశ డిజైన్ ను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బండ బావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసినటువంటి డిజైన్ ప్రణాళిక రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని

మిగతా 2లో

## న్యాయం చేస్తా : ఎమ్మెల్యే గాంధీ

### జనప్రియ నగర్ 5 ఫేస్ కాలనీ వాళ్లకు న్యాయం జరిగేలా కృషి చేస్తా



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : జనప్రియ నగర్ 5 ఫేస్ కాలనీ వాళ్లకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 5 ఫేస్ లో 650 కుటుంబాలు నివసిస్తున్నాయి. తమ సెట్ బ్యాక్ ను దొంగ పర్మిషన్ తో 25 సంవత్సరాలుగా హుడా అప్రూవల్ ప్లాన్ తో కూడిన తమ సెట్ బ్యాక్ ను అపహరించే పనిలో కొంతమంది స్వార్థపరులు జిహెచ్ఎంసి ని మోసం చేసి దొంగా పత్రాలను సృఎష్టించి, ఆ పత్రాలతో రోడ్డు గా చిత్రీకరించి అధికారులను కూడా తప్పుద్రోవ పట్టించి, మోసం చేసిన వారి నుంచి తమ స్థలాన్ని కాపాడాలని జనప్రియ నగర్ 5 వ ఫేస్ వాసులు శుక్రవారం ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యపై కార్పొరేటర్, హైడ్రా కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ , జోనల్ కమిషనర్ కి, ఉప కమిషనర్ లకు, అధికారుల చుట్టూ తిరుగుతు న్నామని నేటికీ 16 రోజుల నుంచి నిరసన దీక్ష చేస్తున్నామని కాగా నేడు చుట్టపు చూపుగా వచ్చిన డీసీ వచ్చి మీరు, సెట్ బ్యాక్ ఆక్రమణ చేసిన బిల్డర్ కలిసి మాట్లాడుకోవాలని ఉచిత సలహా ఇచ్చారన్నారు. 25 సంవత్సరాల తమ డాక్యుమెంట్ ప్రకారం న్యాయం చేయాలని మరోసారి ఎమ్మెల్యే గాంధీ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

మిగతా 2లో

## పైపు లైన్ పనులు ప్రారంభం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని గాంధీనగర్ డివిజన్ వివిగిరి నగర్, అరుంధతి నగర్, నింకిన్ గల్లి, టిఆర్టి కోటర్స్ ఆర్టీసీ క్రాస్ రోడ్లలో శివురేజ్ మరియు వాటర్ పైప్లైన్ పనులు (కోటి 26 లక్షలు) వ్యయంతో పనులను కేంద్ర గనుల శాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, కార్యదర్శి శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ పూన్నా సత్యనారాయణ, మీడియా ఇన్చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, పాశం రవి, గడ్డమీద శీను, వెంకటేష్, దేవయ్య, సంతోష్, సుధాకర్, చందు, కుమారి, రవిశంకర్ గుప్తా, హనుమంతు, మరియు జోనల్ కమిషనర్ రవి కిరణ్, బిఎంసి రామానుజన్ రెడ్డి వాటర్ వర్క్స్ జిఎం రామకృష్ణ, డిఈ గీత, డి ఈ సన్నీ, జీఎం కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ వేదికపై బ్యాడ్మింటన్ ఇండియా .. ఫ్యాన్లీ యాప్

## హైదరాబాద్‌లో ఆవిష్కరించిన బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్






హైదరాబాద్, మేజర్‌న్యూస్:భారత క్రీడా రంగానికి ఊతమిచ్చేలా, భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్లను, అభిమానులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఫ్యాన్ లీ విప్లవాత్మక యాప్ రూపొందింది. గచ్చిబౌలిలోని పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ డిజిటల్ యాప్‌ను భారత బ్యాడ్మింటన్ జాతీయ కోచ్. అర్జున అవార్డు గ్రహీత పుల్లెల గోపిచంద్ శుక్రవారం సాయంత్రం ఫ్యాన్లీ సహ వ్యవస్థాపకులు శ్రీనివాసన్ బాబు, శరవణన్ కనగరాజు, శ్రీదేవి సిరా, -ది స్మార్ట్ బ్రిడ్జ్ మాజీ స్కిల్స్ లీడ్‌లు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుల్లెల గోపిచంద్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్ ఇండియా పేరుతో భారతదేశంలోని అగ్రశ్రేణి ఆటగాళ్లు, యువ ప్రతిభావంతులు, అభిమానులను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. బ్యాడ్మింటన్ సమాజాన్ని ఒకే వేదిక పై కలపడాన్ని లక్ష్యంగా ఫ్యాన్లీ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చిన నిర్వహకులను ఆయన ప్రశసించారు. ఫ్యాన్లీ కమ్యూనికేషన్స్ ఇండియా ఫౌండర్ ఒకరు మాట్లాడుతూ భారతదేశంలో బ్యాడ్మింటన్ క్రీడ ఎంతో వేగంగా అభివృద్ధి జరుగుతున్నా కానీ మొత్తం కమ్యూనిటీ కలిసే ఒక వేదిక మాత్రం ఇంత వరకూ ఏర్పాటు కాలేదని, ఇక ఫ్యాన్ లీ ఆ లోటును తీర్చుతుందని ఇది బ్యాడ్మింటన్ క్రీడాకారులు, అభిమానుల మధ్య అర్థవంతమైన అనుసంధానానికి వేదిక అన్నారు. ఫ్యాన్ లీ ద్వారా జాతీయ స్థాయి నుంచీ పాఠశాల స్థాయి ఆటగాడిదాకా అలాగే ఆటను అభిమానించే అభిమానులందరికీ ఒకే ఇల్లులా మారుతుందని పేర్కొన్నారు. ఈ యాప్ను యాపిల్ యాప్, గూగుల్ ప్లే స్టోర్‌ల నుంచి లో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో కానూరి వంశీధర్ - కోశాధికారి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, యు.వి.ఎన్. బాబు - జాయింట్ సెక్రటరీ (ఈవెంట్స్ ప్రోటోకాల్) బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, సుప్రియా దేవ్గన్ - బ్యాడ్మింటన్ గురుకుల్ వ్యవస్థాపకురాలు, ప్రపంచ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత తదితరులు పాల్గొన్నారు.

# భూదాన జ్యోతిని వెలిగించిన మహనీయుడిని గౌరవించాలి

- పుడమిని పేదలకు పంచిన గొప్ప మానవతావాది వెదిరె రామచంద్రారెడ్డి
- పద్మ విభూషణ్‌తో పాటు ట్యాంకుబండపై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలి
- జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి
- అఖిలభారత సర్వోదయమండలి మేనేజింగ్ ట్రస్టి మహదేవ్ విద్రోహి విజ్ఞప్తి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భూదాన జ్యోతిని తెలంగాణలో వెలిగించి దేశవ్యాప్త భూదాన ఉద్యమానికి ఆధ్యుడుగా నిలిచిన వెదిరే రామచందర్రెడ్డికి పద్మ విభూషణ్ తో పాటుగా ట్యాంక్ బండపై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిలభారత సర్వోదయ మండలి మేనేజింగ్ ట్రస్టీ మహాదేవ్ విద్రోహి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్ దేశోద్ధారక భవనంలో భూదాన ఉద్యమ ప్రాముఖ్యత - గతం మరియు వర్తమానం - వెదిరే రామచందర్రెడ్డి భూదాన ఉద్యమ స్థాపకుడు అనే అంశంపై తెలంగాణ సర్వోదయ మండలి ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అఖిలభారత సర్వోదయ మండలి జాతీయ అధ్యక్షుడు వెదిరే అరవింద్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు తోలుపునూరి కృష్ణ గౌడ్, భూదాన్ రామచందర్రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ వెదిరే ప్రభోద్ చంద్ర రెడ్డి, ప్రమోతిష్ చంద్ర రెడ్డి, తెలంగాణ సర్వోదయ మండలి నేత పి నరేష్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాదేవ్ విద్రోహి మాట్లాడుతూ.. శాంతి యాత్రలో భాగంగా భూదాన పోచంపల్లి చేరిన ఆచార్య వినోబావేకు 100 ఎకరాల భూమిని దానంగా ఇచ్చి, భూదాన ఉద్యమానికి వేదిరే రామచందర్రెడ్డ ప్రేరణగా నిలిచాడు అన్నారు. ఈ ఘటనతో స్ఫూర్తి పొందిన వినోబాభావే దేశవ్యాప్త ఉద్యమానికి భూదానజ్యోతిని పోచంపల్లి నుంచే వెలిగించాడని గుర్తు చేశారు. పోచంపల్లి నుండి ఢిల్లీ వరకు భూదాన పాదయాత్ర చేసి దాదాపు 42 లక్షల ఎకరాల భూమిని సేకరించాడని అన్నారు. ఈ ప్రాంతాన్ని మాజీ ప్రధానులు నెహ్రూ, జయప్రకాష్ నారాయణ, మాజీ రాష్ట్రపతి బాబు రాజేందప్రసాద్, వివి గిరి వంటి మహనీయులు సందర్శించిన సమయాల్లో సైతం తన యావదాస్తిని విరాళంగా అందించాడని అన్నారు. ఇలా దాదావు 1200 ఎకరాలు భూమిని పేదల కోసం అందజేసిన గొప్ప మానవతావాది అని అన్నారు. అటువంటి మహనీయుని చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు పాఠ్యపుస్తకాలలో పాఠంగా చేర్చాలని కోరారు. అంతేకాకుండా వచ్చే జులై 17న ఆయన జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపి ఆయనకు ఘనమైన నివాళి సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. వెదిరే అరవింద్ రెడ్డి మాట్లాడుతూ.. భూదాన భూమి ప్రభుత్వ భూమి కాదని పేదల కోసం మహనీయుడు అందజేసిన భూమిగా చెప్పారు. ఈ స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా వినోబాభావే లక్షల ఎకరాలు సేకరించారని తెలిపారు. ఇంతటి గొప్ప మహనీయుని త్యాగచరితను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గౌరవించాలన్నారు. ఆయనకు దక్కే గౌరవం రాష్ట్రానికి దక్కే గౌరవంగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు . తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తోలుపునూరి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ. అన్యాక్రాంతమైన భూదాన భూములను కాపాడాలని రాష్ట్రములో భూదాన యజ్ఞ బోర్డు ఏర్పాటు చేసి మిగిలి ఉన్న భూదాన భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# చందానగర్ శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులను తక్షణమే చేపట్టాలి

## కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి




చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్లోని శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి జోనల్ కమీషనర్ హేమంత్ బోర్ఖడేను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్పూర్ వరకు వెళ్లే ఈ మార్గంలో రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని..చందానగర్ నుంచి అమీన్పూర్ మార్గంలో వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగాయని, దీనివల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని కార్పొరేటర్ మం జుల రఘునాథ్ రెడ్డి జోనల్ కమిషనర్ కు వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించాలంటే రోడ్డు పనులు తక్షణమే పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె జోనల్ కమిషనర్ను కోరారు..రాబోయే వర్షాకాలంలో వర్షాల కారణంగా రోడ్డుపై వాహనదారులు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందని కార్పొరేటర్ ఆందోళన వ్యక్తం చేశారు. .ప్రజల సౌకర్యార్థం మరియు ట్రాఫిక్ నియంత్రణకు ఈ రోడ్డు విస్తరణ పనులు అత్యవసరం అని జోనల్ కమిషనర్కు తెలియజేశారు.

# న్యాయం చేస్తా : ఎమ్మెల్యే గాంధీ

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జనప్రియ నగర్ 5 ఫేస్ కాలనీ వాళ్లకు న్యాయం జరిగేలా చూస్తానని, అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని,ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ,కాలనీ వాసులు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనప్రియ నగర్ 5 వ ఫేస్ కాలనీ వాసులు జాగృతి వేణుగోపాల్ రావు, శేఖర్ రెడ్డి,రవి కుమార్, రామ్ కిషన్ రావు, రామాంజనేయులు, చినబాబు, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన

**మొదటి పేజి తరువాయి :** ఆయన జోనల్ కమిషనర్ ని కోరారు. డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ... బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి కృషి చేస్తున్న ఎమ్మెల్యే, సహకరించిన జీహెచ్‌ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ లకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ప్రణాళిక ప్రకారం పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, యుబీడి డైరెక్టర్ అన్నపూర్ణ, ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి, వేణు గౌడ్, వాసుచారి, మధు ముది రాజ్, దండెం నరేందర్, నర సింహ గౌడ్, సంజయ్ నాయ క్, శ్యామ్ సుందర్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను కోరుతు జోనల్ కమిషనర్ సీఎన్.రెడ్డికి వినతి పత్రం




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై దృష్టి సారించాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్‌ను కార్పొరేటర్ సీఎన్.రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జోనల్ కమీషనర్ హేమంత్ సహదేవ్‌రావును తన కార్యాలయంలో సీఎన్.రెడ్డి శుక్రవారం కలిసి రహ్మత్‌నగర్ చౌరస్తా అభివృద్ధి, ఎస్పీఆర్‌హిల్స్ ప్లే గ్రౌండ్‌తో పాటు పలు బస్తీలలో నెలకొన్న చీకటి సమస్యల పరిష్కారానికి విద్యుత్ దీపాల ఏర్పాటు ముఖ్యంగా రహ్మత్‌నగర్ డివిజన్ పరిధి బస్తీలలో నివసిస్తున్న ఎక్కువ శాతం పేద ప్రజలకు ఇంటి ట్యాక్స్ సమస్య తీవ్రంగా ఉంది ట్యాక్స్ తగ్గించే అవకాశాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని కోరుతూ జోనల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జరిగే విషయం కూతురు వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ కోదండరాం, చీమ శ్రీనివాస్ రావు, పట్లోళ్ల సురేందర్ రెడ్డి, కొండ స్వామి, భాను ప్రకాశ్ రెడ్డి, నరేందర్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# 70 ఏళ్లు దాటాయా.. పరీక్ష చేయించుకోండి!

## ▶▶ భారతీయుల్లో విస్తరిస్తున్న ప్రోస్టేట్ క్యాన్సర్..

## ▶▶ ఏఐఎన్యూ వైద్యుడు డాక్టర్ సిరందాస్ అరుణ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్కు 82 సంవత్సరాల వయసులో నాలుగో దశ ప్రోస్టేట్ క్యాన్సర్ గుర్తించారు. భారతీయుల్లో 70 సంవత్సరాలు దాటిన పురుషులకు ఇది అప్రమత్తం కావాల్సిన సమయమని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్యూ)కు చెందిన కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సిరందాస్ అరుణ్ తెలిపారు. చాలా సందర్భాల్లో ప్రోస్టేట్ క్యాన్సర్ లక్షణాలేవీ బయటపడవు. అవి కనిపించే సరికే వ్యాధి బాగా ముదిరిపోతుంది. బైడెన్ విషయంలో అదే జరిగింది. ఆయనకు మూత్ర విసర్జన సరిగా కాకపోవడం,నడుం నొప్పి రావడం తో పరీక్ష చేయించుకోగా ప్రోస్టేట్ క్యాన్సర్ అని, అది ఆయన ఎముకలకూ విస్తరించిందని తెలిసింది. మన దేశంలో చాలామంది లక్షణాలు కనిపించినా వైద్యుల వద్దకు వెళ్లకుండా ఏవో మందులు వాడేస్తారు. గ్రామాల్లో ఇది బాగా ఎక్కువ. పెద్దవాళ్లు పిల్లలకు దూరంగా ఉండడం వల్ల వారికి సరైన వైద్యసేవలు అందవని డాక్టర్ అరుణ్ చెప్పారు.

ప్రోస్టేట్ క్యాన్సర్ లక్షణాల్లో ప్రధానమైనది రాత్రపూట తరచు మూత్రానికి వెళ్లాల్సి రావడం, మూత్రం అంతసరిగ్గా రాకపోవడం, మూత్రం లేదా వీర్యంలో రక్తం కనపడడం,మూత్రానికి వెళ్లి వచ్చినా ఇంకా కడుపు కొంత ఉబ్బరంగానే అనిపించడం. 90% కేసుల్లో మాత్రం ప్రాథమిక దశల్లో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కేవలం రూ.800 నుంచి రూ. వెయ్యిలోపు ఖర్చయ్యే ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటిజెన్ (పీఎస్ఏ) అనే రక్తపరీక్ష చేయంచుకుంటే 6-8 గంటల్లోపు ఫలితం వస్తుందని, ఇది చాలావరకు ప్రాణాలు కాపాడుతుందని డాక్టర్ అరుణ్ చెప్పారు. పీఎస్ఏ స్థాయి ఎక్కువగా ఉంటే అప్పుడు ఎంఆర్ఐ లేదా ప్రోస్టేట్ బయాప్సీ లాంటి పరీక్షలు చేయించుకోవా లన్నారు. అమెరికా ప్రమాణాల ప్రకారం 70 ఏళ్లు దాటిన పురుషులు పీఎస్ఏ పరీక్ష అక్కర్లేదని చెబుతారు. అదే మన దేశంలో అయితే 50 ఏళ్ల నుంచి, కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే 45 ఏళ్ల నుంచే ఆ పరీక్ష చేయించుకోవాలని డాక్టర్ అరుణ్ తెలిపారు. క్యాన్సర్ ఏ దశలో ఉందన్నదాన్ని బట్టి దానికి చికిత్స ఉంటుంది. ప్రాథమిక దశల్లో అయితే ప్రోస్టేట్ను పూర్తిగా తొలగిస్తే చాలావరకు సరిపోతుంది. అదే ముదిరిన దశల్లో అయితే వ్యాధి మరింత విస్తరించకుండా ఉండేందుకు హార్మోన్ థెరపీ కూడా చేయాలి.

ప్రోస్టేట్ క్యాన్సర్ నెమ్మదిగా విస్తరిస్తుంది. త్వరగా గుర్తిస్తే చికిత్స కూడా చేయొచ్చు. పెద్దవయసు వాళ్లు మూత్ర సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు. అవగాహన, త్వరగా పరీక్ష చేయించుకోవడం,సమయానికి చికిత్స చేయించు కుంటే దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండొచ్చు అని డాక్టర్ అరుణ్ సూచించారు. మన దేశంలో ఇలా.. ప్రోస్టేట్ క్యాన్సర్ మన దేశంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా ఉంటుంది. ప్రతి లక్ష మందిలో సగటున 9 మందికి ఇది వస్తుంది. ఢిల్లీలో అయితే 12.4 మందికి, ఈశాన్య రాష్ట్రాల్లో అయితే ముగ్గురికే ఇది కనిపిస్తుంది. ఏఐఎన్యూకు వచ్చే ప్రోస్టేట్ క్యాన్సర్ కేసుల్లో 60-70% ప్రాథమిక దశల్లోనే ఉంటాయని, 30-40% మాత్రమే ముదిరిన దశలో ఉంటాయని ఆయన వివరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి : బిఆర్ఎస్ నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేదల ఆరోగ్య పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు సూచించారు. చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్, కూన మహాలక్ష్మీ నగర్ ప్రాంతానికి చెందిన జోడు సురేఖ (41), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి శ్రీ సాయి నగర్ చెందిన ఎం. శాంత (47) లు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానికులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు జోడు సురేఖ, ఎం.శాంతలకు 2.70 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు కార్పొరేటర్లు జగన్, రవి కిరణ్ లు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం పనిచేసే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో అధికారులతో కార్పొరేటర్లతో జెడ్ సి సమీక్ష సమావేశం




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే కార్పొరేటర్లు మంజుల రెడ్డి , చందానగర్, వి సింధు ఆదర్శ రెడ్డి, భారతి నగర్ డివిజన్, మెట్టు కుమార్ యాదవ్ పటాన్చెరువు డివిజన్, వి గంగాధర్ రెడ్డి గచ్చిబౌలి డివిజన్, బి రాజ్ కుమార్ యూసఫ్ కూడా డివిజన్, దేదీప్య వెంగళరావు నగర్ జగదీశ్వర్ గౌడ్ , మాదాపూర్ డివిజన్, పుష్ప నగేష్ యాదవ్ రామచంద్రపురం డివిజన్ , అన్ని సర్కిళ్ల ఉపకమీషనర్ లు సూపర్ ట్రెండింగ్ ఇంజనీర్, గేమ్స్ ఇన్స్పెక్టర్ తదితర అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృాఎషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్ట వలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని , పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, నాలాల విస్తరణ పనులు వేగవంతం చేయాలని తెలియజేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృాఎషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే తెలిపారు.

# మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావుకు ఆహ్వానం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఓల్డ్ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ రోడ్ సమీపంలోని పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాలయం వున: ప్రతిష్టాపన కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ జిల్లా ఉప కోశాధికారి జీడీ బాలచంద ర్ గౌడ్ , సీనియర్ నాయకుడు బక్క నాగరా జు సహకారంతో దేవాలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.





బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నేరేడ్ మెట్ లో నిర్వహించిన 'తిరంగా ర్యాలీ' లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.
-మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల

జిల్లేడు- చౌదరి గూడెం:( మే:23), రాష్ట్ర ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎట్టకేలకు పెండింగ్ బిల్లులు మంజూరీ చేయడం వల్ల మాజీ సర్పంచ్ లు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, సంబంధిత శాఖ మంత్రి శితక్కకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్షం వల్లనే బిల్లులు చెల్లించని కారణంగా సర్పంచ్ లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి బాధలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూడలేక ఎట్టకేలకు నిధులు మంజూరు చేశారు అని ఆయన అన్నారు. ప్రభుత్వం 153. కోట్ల రూపాయలను విడుదల చేసిందని ఆయన తెలిపారు. ఈ డబ్బులచే దాదాపు 10. వేల పెండింగ్ బిల్లులు చెల్లించ వచ్చని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముందుగా గ్రామ స్వరాజ్యం బలపడే విధంగా గ్రామ పంచాయతీ లకు నిధులు కేటాయిం చినందుకు ఎంతో ఊరట లభించింది అని ఆయన అన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT UPPAL AT: L.B.NAGAR
o.S NO. 467 OF 2025

Between:
Akkapatruni Srinivas ran and others.
... Plaintiffs
And
The Tahsildar, Uppal Revenue Mandal, Medchal - Malkajgiri District and others
...Defendants

To:
2. All Concerned

NOTICE

Please take notice that the plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs as the legal heirs of late Akkapatruni Prameela in respect of half share in the suit schedule property before the Hon'ble I Addl Junior Civil Judge, Medchal - Malkajgiri District Uppal At L B Nagar. The matter is posted to 10-06-2025 at 10.30 A.M. for .your appearance either in person or through counsel, failing which the matter will be decided as per law.

SCHEDULE PROPERTY

All that part and parcel of Deluxe Flat No.A-305, Having Muncipal No. 2-1- 349/E/A305 (PTIN No. 1030205872) In Third Floor of Block A of "ENVIRON TOWERS" with super builtup area of 930 Sq.Ft., allotted one Car Parking area admeasuring 100 Sft. In Stilt Floor, together with proportionate undivided share of land to the extent of 40 Sq.Yds., or 33.44 Sq. Mtrs., Out of land admeasuring 2 Ac. 18.34 as, in Survey No. 30/UU, situated at Block-1, Mamatha Nagar Colony, Nagole Village, under GHMC Hayathnagar Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District, Telangana state., under SRO Uppal and bounded follows: LAND BOUNDARIES: North: Open Space/Park; South: 40' wide road; East: Land of Krishna Reddy; West: Land of Environ Estates: BOUNDARIES FOR THE FLAT NO. A 305, IN THIRD FLOOR: North: Open to Sky; South: Open to Sky; East: 10' Corridor; West: Open to Sky:
(BY ORDER OF THE COURT)
Sd/- B. Sandeep Yadav, Advocate H. No.5-3-655/3, Vijayapuri Colony, Phase-II, Vanasthalipuram, Hyderabad-500070
Cell No. 8801075088

## మహోన్నత మానవతా మూర్తి

# డా.నట్టా యోబుకు జన్మదిన శుభాకాంక్షలు

- కట్టలు తెంచుకున్న అభిమానం ఆనందపు భాష్పాలతో అభినయం
- కుల మతాలు పార్టీలకతీతంగా యువకు జన్మదిన శుభాకాంక్షలు
- డాక్టర్ల నుండి ఆయా వరకు అధ్యంతం ఆసక్తికరంగా జన్మదిన వేడుకలు
- డైరెక్టర్ నుండి నర్స్ వరకు ఆయన సేవలు అమోఘం
- జర్నలిస్టు నుండి సామాన్య పౌరుడు వరకు తరలివచ్చి అభినందనలు
- ఆశీర్వదించిన రాందేవ్ హాస్పిటల్ డైరెక్టర్ కమలాకర్ రావు దంపతులు















కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మహోన్నత మానవతా మూర్తి డాక్టర్ట్ ఎన్. యోబు జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం రాందేవ్ రావు ఆసుపత్రిలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కుల మతాలు ప్రాంతాలకు అతీతంగా పలువురు డాక్టర్ యోబును అభినందించారు. పూలబోకే లు, పూలమాలలు అందజేస్తూ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు అందిస్తున్న సేవల గురించి కొనియాడారు. ఆస్పత్రి యాజమాన్యంకు రోగులకు అనుసంధానంగా ఉంటూ ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు ఇతర సిబ్బంది కి చేదోడు వాడోడుగా ఉంటూ ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుగా కొనసాగుతున్న డాక్టర్ డాక్టర్ యోబు నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. డాక్టర్ యోబు పై రూపొందించిన ఏవి అభిమానం కట్టలు తెంచుకుంది. తన జన్మ దినోత్సవ సందర్భంగా అభిమానులు చూపిన నేపథ్యానికి డాక్టర్ యోబు కంట ఆనంద భాష్పాలు రాలేదు. ఈ సందర్భంగా డాక్టర్ యూగు తమకు అందించిన సహకారం గుర్తు చేసుకుంటూ కొంతమంది సిబ్బంది ఆయన జన్మదిన సందర్భంగా ఉప్పొంగిపోయి కన్నీళ్ల పర్యంతమయ్యా రు. ఈ సందర్భంగా రాందేవ్ ఆసుపత్రి డైరెక్టర్ కమలాకర్ రావు, వారి ధర్మపత్ని లక్ష్మి లు డాక్టర్ యోబు సతీమణి గ్లోరీ విజయలత దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా యాస్మిన్ బేగం వ్యవహరించారు. శ్రవణ్ కుమార్ రెడ్డి ఆలపించిన గేయాలు అందరిని ఆకట్టుకున్నాయి. డాక్టర్ యోబు జన్మదిన మనందరికీ పర్వదినం అన్న విధంగా ఆనందపు హరివిల్లుతో చప్పట్లతో మారు మ్రోగించారు. కార్యక్రమంలో డాక్టర్ ఛాయాదేవి, రాందేవ్ ఆస్పత్రి ప్రతినిధి కల్పన, డాక్టర్ యోబు సతీమణి గ్లోరీ విజయ లత, కుమారుడు ఒజేస్, ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు అరిగెల రఘునాథ్ బాబు, కాంగ్రెస్ నాయకులు మేకల మైకల్, జర్నలిస్టులు విద్య వెంకట్, గడ్డమీద బాలరాజు, కే. నాగరాజు యాదవ్, కరీం, కైలాష్, నవీన్ రెడ్డి, రాము, సముద్రాల కిరణ్, మహేందర్ నాయక్, గంగరాజు, రామారావు, తెల్ల హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కమిటీలో నూతన నియామకాలు ప్రమాణ స్వీకారం




ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన కార్మిక విభాగమైన భారతీయ జనతా కార్మిక మండలి (భాజాకామం) జాతీయ ప్రణాళిక ప్రకారం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ ఎన్.వి.వి. నాగార్జున, రాష్ట్ర మహిళా అధ్యక్షులుగా బీ. భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. వీరి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జాతీయ అధ్యక్షుడు అర్నబ్ చటర్జి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కార్మికుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాం. వ్యవస్థీకృత, అవ్యవస్థిత రంగాల్లో కార్మికులను ఐక్యంగా ఉంచి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ , భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు. ఇటు మహిళా అధ్యక్షురాలు బీ. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు అర్నబ్ చటర్జి కి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున కి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా కి ధన్యవాదాలు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమం కోసం మేము నిరంతరం కృషి చేస్తాం అని తెలిపారు. భాజాకామం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రకటించింది తెలంగాణలో కార్మికులకు చట్టపరమైన హక్కులు, రక్షణలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించడం, వారిని సంఘటితం చేయడం, సంస్థాగతంగా అభివృద్ధి చేయడం మా ముఖ్య లక్ష్యం అని స్పష్టం చేసింది.

# జై జవాన్! : గీతామూర్తి




నేరేడ్ మెట్ చౌరస్తా నుండి మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహ వేదిక వరకు తిరంగ ర్యాలీ జరిగింది ఈ ర్యాలీ లో, బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి పాల్గొన్నారు. జై జవాన్..జై భారత్ అని నినాదాలు చేశారు. ఆపరేషాన్ సిందూర్ మన సైనికుల సాహస విజయమని ఆమె అన్నారు. : ముషీరాబాద్ మేజర్ న్యూస్

## డా. కేవీ- హరే శ్రీనివాస పుస్తకావిష్కరణ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రభుత్వం పూర్వ సలహాదారు రిటైర్డ్ ఐఏఎస్ డా. కేవీ రమణాచారి రచన – అసాధ్యాలను సుసాధ్యాలుగా చేసే అద్భుత సత్యాల హారం హరే శ్రీనివాస పుస్తాకావిష్కరణ జరిగింది. తెలుగు యూనివర్సిటీ లో జరిగిన ఈ కార్యక్రమం లో డా. కీవీ తో పాటు అభినవోద్దండ విద్యా శంకర భారతి మహా స్వామి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పూర్వ మంత్రి టీ. హరీష్ రావు ;డా. రేవూరి ఆనంత పద్మనాభ రావు ; ఆచార్య శలకా రఘునాధ శర్మ ;విజయ్ కుమార్ ;జీ.వల్లీశ్వర్ ( పుస్తక సమీక్ష) అతిధులుగా పాల్గొన్నారు. పద్మశ్రీ శోభారాజ్ అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఈ వేడుకను నిర్వహించింది.

## రక్త సంబంధిత వ్యాధుల నివారణకు ప్రినేటల్ డయాగ్నోసిస్

–టీఎస్ సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్

–తలసేమియా, సికిల్ సెల్ నివారణకు టీఎస్ సీఎస్, ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఒప్పందం



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ(టీఎస్ సీఎస్)కి చెందిన కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధుల నివారణకు ముందడుగు వేసిందని టీఎస్ సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తలసేమియా లేదా సికిల్ సెల్ క్యారియర్లుగా గుర్తించబడిన దంపతులకు ప్రినేటల్ డయాగ్నోసిస్(పిఎన్ డీ) పరీక్షలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ముందడుగు సమాజంలో తలసేమియా మేజర్, సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న పిల్లల జననాన్ని తగ్గించే లక్ష్యంతో చేపట్టిన సమగ్ర నివారణ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన భాగం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధుల నివారణకు పునాది పడుతుందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 'ప్రినేటల్ డయాగ్నోస్టిక్ సెంటర్' సెంటర్ ఫర్ డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్(సీడీఎఫ్ డీ) కలిసి పనిచేయడం ద్వారా 2035 నాటికి తలసేమియా లేని జననాలను సాధించడమే టీఎస్ సీఎస్ అంతిమ లక్ష్యం అన్నారు. చీఫ్ మెడికల్ రీసెర్చ్ ఆఫీసర్, సెక్రటరీ డాక్టర్ సుమన్ జైన్, వైద్య అధికారి డాక్టర్ కె.సరోజ, టీఎస్ సీఎస్ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ జి.పద్మ, ఫెర్నాండెజ్ హాస్పిటల్ ప్రసూతి వైద్యురాలు డాక్టర్ గీత కోలార్ పాల్గొన్నారు.

## శవాల అంత్యక్రియలకు కేంద్రం అవకాశం కల్పించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్కౌంటర్లో చనిపోయిన మావోయిస్టుల మృతదేహాల పట్ల ఉన్మాదంగా, అవమానంగా ప్రవర్తించకుండా అంత్యక్రియలను జరిపేందుకు కుటుంబ సభ్యులకు అప్పగించాలని అమరుల బంధుమిత్రుల సంఘం నేతలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 21న చత్తీస్గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ ఎన్కౌంటర్లో చనిపోయిన మావోయిస్టు పార్టీ నేతల శవాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోరారు. పార్టీ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు, పార్టీ సైనిక పత్రిక జంగ్ ఎడిటర్ సజ్జా నాగేశ్వరరావు సహా 28 మంది అమరులైనట్టు తెలిపారు. వీరి శవాలను రక్తసంబంధీకులకు ఇవ్వకుండా ఛత్తీస్గడ్ పోలీసులు వేధించడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. మావోయిస్టు పార్టీతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాల్పుల విరమణ ఒప్పందానికి సిద్ధం కావాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణరావు ,ఆదివాసి హక్కుల వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ లక్ష్మణ్ ,దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం నేత రాజు, ఐఎఫ్టియు నేత అనురాధ, ప్రజా కళామండలి నేత రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 31 న 'టీజేఎఫ్ రజతోత్సవాలు'

## విజయవంతం చేయాలని టియూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పిలుపు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈ నెల 31న జరగబోయే టీజే ఎఫ్ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడ్ మెట్ చౌరస్తా లోని తేజ ఇన్ఫ్రా డెవలప్మెంట్ కార్యాలయంలో టీజే ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ పోస్టర్ ను జిల్లా బాధ్యులు అమర్, మల్కాజి గిరి సర్కిల్ అధ్యక్షులు జార్జ్ విల్సన్, ప్రధాన కార్య దర్శి గిరిగౌడ్,సీనియర్ జర్నలిస్ట్ మురళీయాదవ్ లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం ఈ నెల 31 న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తు న్నామని చెప్పారు. 2001 మే 31న ప్రారంభ మైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని ఆయన తెలిపారు. వివిధ ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీల ను, విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. మాక్ అసెంబ్లీ, ఛలో ఢిల్లీ, సాగర హారం, అసెంబ్లీ ముట్టడి వంటి కార్యక్రమాలను విజయవంతం చేసిన ఘనత అల్లం నారాయ ణ సార్ దేనని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం చల్లబడి నప్పుడ ల్లా టీజేఎఫ్ కీలక పాత్ర పోషించి ఆ ఉద్యమాన్ని మరింత ఉవ్వెత్తున ముందుకు నడిపింది అల్లంనారాయణ సార్ అన్నారు. ఇలాంటి ఎన్నో విషయాలను సమాజానికి మరోసారి తెలియ జెప్పడానికి హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని జలవిహార్ లో ఈ నెల 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ చేసిన ఉద్యమం మిగతా ఉద్యమాలకు ఒక దిక్సూచిలాంటిద న్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి టియుడబ్ల్యూజే నాయ కులు వెంకటరమణ నాయుడు, అక్కాల రాజేందర్ గౌడ్, దూశెట్టి పాండుగౌడ్, మనోజ్ గౌడ్,రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు ప్రచారాలను నమ్మకండి

- బిఎన్‌రెడ్డినగర్ శివాలయం వద్ద డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది
- కార్పొరేటర్ చొరవతో సమస్యను పరిష్కరించుకుంటున్నాం
- పక్క కాలనీ డ్రైనేజీ లైన్‌ను ఇక్కడ మార్చారన్నది వాస్తవం కాదు
- బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ –3 కాలనీ కమిటీ సభ్యులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ ఫేస్ –3లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. గత కొంత కాలంగా ఇబ్బందికరంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ వారంలో మూడు సార్లు పొంగుతుందని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దృష్టికి పలు మార్లు తీసుకెళ్లి కోరడంతో పాటు డ్రైనేజీ పైప్ లైన్‌నిర్మించాలని కోరామని కాలనీ అధ్యక్షులు సాయినికేతన్, ప్రధాన కార్యదర్శి భారత్‌లాల్, వైస్ ప్రసిడెంట్ సురేష్‌కుమార్, అడ్వైజర్ బిఎమ్‌రావు, ట్రెజరర్ శ్రీనివాస్‌రావు, జాయింట్ సెక్రటరీ సుమని నాయక్, సభ్యులు సుదాకర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, యాదగిరిరావు, వెంకటేశ్వర్లు తెలిపారు. సమస్య తీవ్రతను గుర్తించిన కార్పోరేటర్ జలమండలి అధికారులతో మాట్లాడి డ్రైనేజీ పైప్ లైన్ వేయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ విషయంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అరవింద్‌రెడ్డి పక్కనే ఉన్న ఎస్‌కెడినగర్ కాలనీలో నిర్మించవలసిన డ్రైనేజీ పైప్ లైన్‌ను మార్చి కార్పోరేటర్ ఇంటి ముందు వేయించుకుంటున్నారని ఆరోపించడం తగదని వారు పేర్కొన్నారు. కాలనీ వాసులందరం కలిసి కార్పోరేటర్ దృష్టికి తీసుకువెళ్లి ఆయన చొరవతో నిర్మించుకుంటున్నామని దయచేసి కాలనీ అభివృద్ధి పనులలో అడ్డుపడ వద్దని కాలనీ వాసులు అరవింద్‌రెడ్డిని కోరారు.



ఎస్‌కెడినగర్ మెయిన్ రోడ్డు దగ్గర పనిని ఇతర కాలనీకి మార్చ లేదు

బియన్‌రెడ్డినగర్ జలమండలి సెక్షన్ లో ఛేంజ్ ఆఫ్ సైట్‌లో భాగంగా వివిధ కాలనీలలో శివరేజ్ పైప్ లైన్ లేని చోట్ల, హాట్ స్పాట్ ప్రాంతాలలో పైప్ లైన్‌లు వేస్తున్నామని జలమండలి మేనేజర్ సిరివెన్నెల తెలిపారు. ఎస్‌కెడినగర్ మెయిన్ రోడ్డు దగ్గర పనిని ఇతర కాలనీలోకి మార్చలేదని, హయ్యర్ డయా పైప్ లైన్ వేసేందుకు పైపులు లేనందున కొన్ని రోజులు పనిని నిపి వేయడం జరిగిందని, బిఎన్‌రెడ్డినగర్ కాలనీ శివాలయం పక్కనున్న డ్రైనేజీ పైప్ లైన్ లెవెల్స్ సరిగ్గా లేకపోవడం వలన తరుచుగా పైపులు నిండడం వలన పైప్ లైన్ ఇండ్ల కింద నుండి ఉండడం వలన తాము దానిని రీ మోడలింగ్ చేస్తున్నామని ఆమె వివరించారు. పైప్ లైన్ పనులు ఒక ప్రాంతం నుండి మరోప్రాంతానికి మార్చారంటు కాలనీల వాసులు అపోహలకు గురి కావద్దన్నారు.

## ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నా : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : సమస్య తీవ్ర తను గుర్తించి ప్రత్యేక నిధులు తీసుకుని వచ్చి మల్కాజిగిరి డివిజన్ లోని పలు కాల నీలు, బస్తీలలో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ శ్రవణ్ తెలిపా రు. శుక్రవారం మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని సీతారాం నగర్, బలరాంనగర్ లలో సుమారు 38 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల కు ఆయన భూమి పూజ చేశారు. అనంత రం కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ...ఈ కాలనీలో గతంలో మురుగు నీటి సమస్య ఉండేదని దీని నివారణకు ఇదే స్థలంలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేశానన్నారు. ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కావడంతో ఇదే స్థలంలో నేడం సీసీ రోడ్డు వేయిస్తున్నట్లు చెప్పారు. సమస్య తీవ్రత గుర్తించి, ప్రత్యేక నిధులు తీసుకుని వచ్చి ఈ పనులను చేప డుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.అభివృద్ధి పనులకు సహకరించిన మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇలాంబర్తి (ఐఏఎస్) కి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. తమ కాలనీలో నూతనంగా సీసీ రోడ్డు వేయిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్ కు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్, శ్యామల, ప్రేమ్, రవి, బన్ సోడే, సూర జ్ సింగ్,నందు యాదవ్, మురళి, బాబాన్ సింగ్, రాఘవేంద్ర, నవీన్, పవన్, ఎస్ పీ రాజ్, వెంకటేష్, కుమార్, సతీష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### సిసి రోడ్డు పనుల పర్యవేక్షణలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ పవర్ సబ్ స్టేషన్ నుంచి గాయత్రినగర్ ఫేస్ –2 ఆర్చ్ వరకు సిసి రోడ్డు నిర్మాణం కొరకు 71 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. అట్టి పనులు శుక్రవారం ప్రారంబించడంతో సంబంధిత ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్‌కుమార్, కాలనీ సభ్యులతో కలిసి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులలో నాణ్యత పాటించాలని లెవెల్స్ సరి చూసుకుంటూ నిర్మాణం పనులు చేపట్టాలని,కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగకుండా వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.

## ఎన్జీఓస్ కాలనీ శ్రీ గణేష్ దేవాలయంలో వైభవంగా సాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

### ఘనంగా ఉమా మహేశ్వరుల దివ్య కళ్యాణం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో సప్తవింశతితమ (27వ) వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 23 వ తేదీ శుక్రవారం ఉదయం శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి పంచామృతాభిషేకములు, విశేష అర్చనలు, సహస్ర మోదక శ్రీ లక్ష్మీ గణపతి యాగము నిర్వహించారు. సాయంత్రం విశేషంగా హాజరైన భక్తుల ఆనందోత్సవాల మధ్య శ్రీ ఉమామహేశ్వరుల దివ్య కళ్యాణము జరిగింది. ఉత్సవాలలో భాగంగా శనివారం నక్షత్ర పూర్వక నవగ్రహ శాంతి యాగము, అమృత సంజీవనీ పాశుపత యాగము కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్బంగా ఆలయ ప్రధాన కార్యదర్శి పి.వి.కె సోమయాజులు తెలిపారు.

## ఆకాంక్ష హనుమత్ జయంతి సేవలు...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హనుమత్ జయంతి ని పురస్క రించుకుని గురు వారం సాయంత్రం శ్రీ ఆకాంక్ష చారిట బుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి విద్యా నగర్ లో ఆడికెమెట్ హను మం తుని దేవాలయం లో పురో హితులకు నూతన వస్త్రాలు, చెప్పులు, గొడు గులు, మంచి నీళ్ల సీసాలు ,దక్షిణ అంద చేశారు. ప్రతి సంవత్సరము వైశాఖ మాసంలో పేదలకు,అర్చకులకు వీటిని అందచేస్తామని అన్నారు.హనుమత్ జయంతి ని పురస్కరించుకుని హనుమాన్ దేవాలయం లో వస్త్రాలు తదితర వస్తువులు అందచేశారు. మన ఆచారాలు ముందు తరాలవారికి తెలియాలని ,అందుకు విశేషమైన రోజులలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియచేశారు.ఈ కార్యక్రమం లో వేణు గీతిక,రమణ,భాస్కర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా చెరువును పరిశీలించిన జోనల్ కమిషనర్, కార్పొరేటర్



కాప్రా, మేజర్ న్యూస్ : కాప్రా చెరువును శుక్రవారం ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ తో కలిసి స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పరిశీలించారు. చెరువు సుందరీకరణ, సంరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి పనులను పరిశీ లించారు. చెరువులో కలుషిత జలాలు ప్రవేశించకుండా చేపడుతున్న మూడు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇవి పూర్తయిన తరువాత వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరుతుందని తెలిపారు. దీని ద్వారా నీటి నాణ్యత మెరుగుపడడంతో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడేందుకు కృషి చేస్తా మన్నారు. చెరువులో ఉన్న నడక మార్గం మరమ్మత్తులు, వీధి దీపాల ఏర్పాటు, ఆకుపచ్చ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ పటేల్, ఇంజినీరింగ్ విభాగాధి కారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన అనుభూతి కలిగేలా, చెరువు పరిసరాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అలాగే రాబోయే వర్షాకాలంలో నీటి ప్రవాహ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఎన్ డీపీ) పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా ఎమ్మార్వో సుచరిత, మల్కాజిగిరి, కాప్రా మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఇఇలు, ఏఈలు, అర్బన్ బయో డైవర్సిటీ మేనేజర్, ఇరిగేషన్ విభాగానికి చెందిన ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచింపజేసిన విద్యార్థుల నాటక ప్రదర్శన



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ లోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో విద్యార్థుల నాటక ప్రదర్శన వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేసే నేపథ్యంతో విద్యార్థులు తమ నాటకాలను గురువారం ప్రదర్శించారు.పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన,చెట్లను రక్షించడం,ప్లాస్టిక్ రహిత సమాజం ద్వారా కాలుష్య నియంత్రణ వంటి అంశాలను కేంద్ర బిందువుగా తీసుకొని వారిచ్చిన ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.జంతువుల ఆహారంలో ప్లాస్టిక్ వ్యర్థాలు చేరి అవి పడుతున్న అవస్థలను విద్యార్థులు కళ్ళకు కట్టారు.సముద్రలు,నదుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతు జీవజాలాన్ని కలుగుతున్న నష్టాల్లో హావభావాలతో వారు తెలియజేశారు.అంతేకాకుండా ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలు,వునర్వినియోగం పద్ధతులను కూడా ఎంతో చక్కగా తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సైన్స్ అధికారి జి.ప్రభాకర్,మండలి సంయుక్త ప్రధాన పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సత్యనారాయణ రావు, ప్రాజెక్ట్ అధికారి బి.నాగేశ్వర రావు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

## దశలవారీగా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : దశలవారీగా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## వైభవంగా శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు



దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని డాలర్ మెడోస్ నందు గల శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అత్యంత వైభవపేతంగా తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి, సునీల్ కుమార్, అనంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్, నరసింహ శర్మ, రామకృష్ణ, లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫలమండిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో గురువారం రోజున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొత్తం మూడు నిర్మాణాలను సికింద్రాబాద్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారి ఏసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరన్నా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగిస్తే తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూల్చివేతల్లో స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం, ఇంజనీరింగ్ అధికారులు ప్రకాష్, చైన్‌మెన్‌లు ఆంజనేయులు, నాగయ్య, చంద్రశేఖర్, కళ్యాన్ అధికారులు పాల్గొన్నారు.





## మోడీ నాయకత్వంలో భారత రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంది
### మేకల సారంగపాణి.. బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో చిలకలగూడా గాంధీ విగ్రహం నుండి సీతాఫలమండి అంబేడ్కర్ విగ్రహం వరకు బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఇ.వి. నరేష్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారతదేశ రక్షణ వ్యవస్థ నంబర్ వన్ స్థానంలో ఉందని, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని తుదముట్టించడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై అన్ని వర్గాల ప్రజలు తిరంగా ర్యాలీలు జరుపుతున్నారని మేకల సారంగపాణి తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో కనకట్ల హరి, ప్రభు గుప్తా, భాస్కర్ గిరి, ఆకారం రమేష్, అంబాల రాజేశ్వర రావు, చోటా ప్రభు, సందీప్, నరహరి, లావణ్య తదితరులు

## గోల్డ్ బార్ ఛాలెంజ్ లో సందడి చేసిన హెబ్బా పటేల్
### వింధ్య గోల్డ్ గ్రాండ్ లాంచ్ ఈవెంట్ ఘనంగా ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: శరత్ సిటీ మాల్ కొండాపూర్ వేదికగా వింధ్య గోల్డ్ సంస్థ తమ ప్రతిష్టాత్మకమైన వింధ్య గోల్డ్ గ్రాండ్ లాంచ్ ఈవెంట్ ను ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ హీరోయిన్ ★హెబ్బా పటేల్★ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ లాంచ్ ఈవెంట్లో భాగంగా ఆమె గోల్డ్ అండ్ సిల్వర్ బార్ ఛాలెంజ్‌ను ప్రారంభించారు. ఈ వినూత్న ఆటలో సందర్శకులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, ఛాలెంజ్ విజేతలకు బంగారం, వెండి నాణేలు బహుమతులుగా అందజేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా హెబ్బా పటేల్ మాట్లాడుతూ తాను గోల్డ్ ని ఇన్వెస్ట్మెంట్ చేయడానికి కూడా చాలా వాడుతుంటానని, గోల్డ్ జ్యువెలరీ అంటే చాలా ఇష్టమని అన్నారు. ప్రతి సంవత్సరం దంతెైరస్ సందర్భంగా గోల్డ్ కొంటుంటానని చెప్పారు. వింధ్య గోల్డ్ ఈవెంట్★ ఎంతో వైవిధ్యంగా ఉంది. వినూత్న కార్యక్రమాలు ప్రజలకు కొత్త అనుభూతిని ఇస్తాయి. వింధ్య గోల్డ్ పర్చేజ్ ప్లాన్ భవిష్యత్తుకు బంగారు భరోసా లాంటిది. ఒక నమ్మకమైన బ్రాండ్ అందించే ఈ అవకాశం అందరికీ ఉపయోగపడుతుందని నమ్ముతున్నాను అని చెప్పారు. మూడు రోజుల పాటు (మే 2325) జరగనున్న ఈ ఈవెంట్లో బిజినెస్ నిపుణులు, ప్రముఖులు, వినియోగదారులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తమపై దాడి చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపిల్లలు చేసిన చిల్లర పనులను వారించి అడ్డుకున్నందుకు తమ ఇంటి మీదకు వచ్చి తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ద్వారకామయినగర్ కాలనీకి చెందిన వృద్ధ దంపతులు కోరారు. ద్వారకామైనగర్ కాలనీలో నివాసముంటున్న తమ ఇంటికి భూలక్ష్మినగర్ కాలనీ వాసి రవికిరణ్ కుమారుడు వచ్చి కరెంట్ మోటార్ ఆన్ చే శాడు ఇంట్లో కుక్క ఉన్నది అది కరుస్తుంది మీ ఇంటికి వెళ్లు అని తాము చెప్పి పిల్లవాన్ని పంపామని లక్ష్మీతులసి భర్త వేణుగోపాల్ తెలిపారు. అయితే ఆ పిల్లవాడు వారికి ఏమి చెప్పాడో కానీ పిల్లవాడి తండ్రి రవికిరణ్ తమ ఇంటికి పది మందితో వచ్చితమపై దాడి చేయడమే కాకుండా తమను అసభ్య పదజాలంతో ధూషించాడని లక్ష్మీతులసి ఆరోపించింది. ఈ విషయాన్ని కాలనీ పెద్దలకు తెలిపినా పట్టించుకోకపోవడంతో రెండు రోజుల తరువాత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇదిలా ఉండగా వారు ఈ విషయంలో భూ లక్ష్మినగర్ కాలనీ వారికి ఎలాంటి సంబంధం లేకున్నా కూడా వారిపై దుష్ప్రచారం చే స్తు ప్రకటనలు చేయడం పద్ధతి కాదని, ఈ విషయంలో భూలక్ష్మినగర్ కాలనీ వారికి గాని, ఇతరులకు గాని ఎలాంటి సంబందం లేదని వారు పేర్కొన్నారు. బిజెపి అధికార ప్రతినిధి అయి ఉండి వృద్ధ దంపతులను ఇబ్బందులకు గురి చేయడం తగదని దీనిని బిజెపి పెద్దలు గమనించి అతనిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## పుస్తకావిష్కరణ...



డా. కేవీ పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న మాజీ మంత్రి టి. హరీష్ రావు తదితరులు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

26న తెలంగాణ మలి దశ ఉద్యమకారిణి, గాన కోకిల బెల్లి లలిత వర్ధంతి కార్యక్రమాలను

# రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలి



## బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా. దాసరి అజయ్ కుమార్ యాదవ్ పిలుపు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ మలి దశ ఉద్యమ వీర వనిత గాన కోకిల, జన సభ నాయకురాలు బెల్లి లలితక్క 26వ వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన,పట్టణ, మండల కేంద్రాలలో బిసి జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించి ఘనంగా నివాళులర్పించాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా. దాసరి అజయ్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. మలి దశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఆవశ్యకతను గూర్చి వివరిస్తు జన సభ ఆద్వర్యంలో దక్షిత తెలంగాణ జిల్లాల్లో పలు సభలపై తన కోకిల స్వరంతో పాటలు పాడి జనాన్ని ఉర్రూతలూగించిన బెల్లి లలితక్క ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. సమైక్య సీమాంధ్ర పాలనలో వివక్షతకు లోనై తెలంగాణ అన్ని రంగాలలో వెనుకబాటులకు గురైందని, తెలంగాణ సమాజం పట్ల సీమాంధ్ర పాలకుల వివక్షతను ఎండగడుతు గాయిని బెల్లి లలితక్క తన ఆట పాటల ద్వారా జనాన్ని జాగృతం చేస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి అవరళ కృషి చేశారని తెలిపారు. తెలంగాన ఉద్యమం గ్రామ గ్రామాన ఉవ్వెత్తున ఎగిసి పడుతుందని గ్రహించిన ఆనాటి టిడిపి ప్రభుత్వంలో మావోయిస్టు నయీం ముఠా లలితక్కను హత్య చేసిందని, అయితే నాటి టిడిపి ప్రభుత్వం గాని, గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలనలో గానీ బెల్లి లలితక్క హత్య కేసును చేదించలేదని అజయ్‌కుమార్ వాపోయారు. స్వరాష్ట్ర సాధన కోసం హత్యకు గురైన ఉద్యమకారిణి లలితక్కను తెలంగాణ ఉద్యమ పోరులో అమరత్వం పొందిన వారి సరసన ఆమె పేరును గత కేసీఆర్ సర్కార్ చేర్చకపోవడం బాదాకరమని, ఇంతటి దుర్మార్గమైన చర్య మరొకటి లేదన్నారు. రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ ట్యాంక్ బండ్ పై బెల్లి లలితక్క విగ్రహం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డా. అజయ్‌కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్నిప్రాంతాలలో లలితక్క వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించి వీరత్వం పొందిన ఆమెచిత్రపటాలకు నివాళులర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

## అర్హులందరికీ 'రాజీవ్ యువవికాస్ పథకం' దక్కేలా చూడాలి : బీఆర్ఎస్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు చేసుకున్న అర్హులైన నిరుద్యోగ యువతకు దక్కేలా చూడాలని బీఆర్ఎస్ పార్టీ కోరింది. శుక్రవారం మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొ రేటర్లు, నాయకులు, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ)ను కలిసి అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అనేక మంది యువకులు గంపెడు ఆశతో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారిలో అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఎలాంటి రాజకీయ ప్రమేయం, వివక్షత, చూపకుండా, ఎటువంటి షరతులు విధించకుండా లబ్ధిదారులుగా ఎంపిక చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత యాదవ్,మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకన్న, భాగ్యానంద్, హన్మంతరావు, రాము యాదవ్, మధుసూదన్ రెడ్డి,సతీష్, జనార్ధన్, బంటి,కాటం రాజు,రాజశేఖర్ రెడ్డి, నర్సింగ్, బాబురావు, నవీన్, కోటేశ్వర్,సురేష్, కృష్ణ గౌడ్, బాలకృష్ణ,ఉమేష్,అరుణ్ తో పాటుగా పలువురు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్లు నిర్మాణానికి లెవెల్స్ పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆటోసాయినగర్ లో నూతన సిసి రోడ్లు నిర్మాణానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కాలనీ వాసులు, అధికారులతో కలిసి లె వెల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విశాలమైన సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని, అదే విధంగా వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటోసాయినగర్ కాలనీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, శివారెడ్డి, రామ్‌రెడ్డి, వీరేందర్, శ్రీనివాస్‌రావు, పార్వతి, సత్యనారాయన తదితరులు పాల్గొన్నారు.

## గణపతి సచ్చిదానంద స్వామీ జన్మదిన వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణపతి సచ్చిదానంద స్వామి జన్మదిన వేడుకలు సిటీ కల్చరల్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.బీకీ అపర్ణ శ్రీమాతా సద్గురు మ్యూజిక్ డాన్స్ అకాడమీ డైరెక్టర్‌కు సాంస్కృతిక బంధు బిరుదును ప్రధానం చేశారు.

బీసరస్వతీ రాజ్ కు నాట్య మణిదీపిక బిరుదును ప్రధానం చేశారు వీరు ఇరువురిని ఘనంగా సత్కరించారు.పలువురు నృత్య గురువుల శిష్యులు ప్రదర్శించిన నాట్యాంశాలు సమ్మోహన పరిచాయి.ముఖ్య అతిథిగా డా. ఎం కే రాము బీ పీ.అంజనీ కుమారి బీ డా. జయశ్రీ శర్మ బీఆర్.నరేష్ బీ చింతలపాటి సురేష్ అతిథులుగా పాల్గొన్నారు.రత్నాకర శర్మ సంస్మరణ కూడా నిర్వహించారు.ఈ వేడుకను పద్మా వెంకట్ నిర్వహించారు.

## ఘనంగా శ్రీ ఎల్లమ్మ దేవి 20వ వార్షిక ఉత్సవాలు

### వైభవంగా జమదగ్ని సమేత రేణుకా ఎల్లమ్మ దేవి కళ్యాణోత్సం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలో నెలకొన్న శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవి నవ ఏకాదశ వారికోత్సవ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈనెల 21 వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలలో బాగంగా ప్రతి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు, యాగములు నిర్వహించారు. ఉత్సవాల చివరి రోజైన శుక్రవారం శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య హంపి విరూపాక్ష పీఠామహా సంస్థానాధీశ్వరులు శ్రీ విద్యారణ్య భారతీ మహా స్వామి వారి దివ్య కరకమలములచే జమదగ్ని సమేత శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి కళ్యాణోత్సవము వైభవంగా నిర్వహించారు. ఉత్సవ కార్యక్రమాలకు విశేషంగా హాజరైన భక్తులు, కాలనీల వాసులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయంలో ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ అభివృద్ధి, గోవులకు గోగ్రాసం నిమిత్తం దాతలు తమ శక్తి కొలది ధన రూపేణా, వస్తు రూపేణా విరాళాలు సమర్పించి అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో అధ్యక్షులు మాలె రాంరెడ్డి, ప్రధాన అర్చకులు కె. లింగ మూర్తి శర్మ, ఆలయ కమిటి సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫారమ్ కోటక్ 811 కొరకు నూతన ప్రచారాన్ని ప్రారంభించిన కోటక్ మహీంద్రా బ్యాంక్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కోటక్ మహీంద్రా బ్యాంక్ ("కేఎంబిఎల్"/"కోటక్") ఈ రోజు తన ప్రముఖ డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన కోటక్ 811 కోసం ఓ కొత్త ఘట్టాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం దాని మరింత సమర్థవంతమైన, సహజమైన మరియు పూర్తి సేవల అనుభవాన్ని సెలబ్రేట్ చేస్తోంది. భారతదేశం యొక్క డిజిటల్-ఫస్ట్ తరం కోసం రూపకల్పన చేసిన కొత్త కోటక్ 811, కేవలం ఒక యాప్ కాదుఇది మీ జేబులో ఉండే పూర్తి బ్యాంక్. స్మార్ట్‌ఫోన్ వాడకం పెరగడం, మితమైన ధరలో ఇంటర్నెట్ అందుబాటులో ఉండటం, డిజిటల్ సాంకేతికతపై నమ్మకం పెరగడం వల్ల, భారతదేశంలో వినియోగదారుల ప్రవర్తనలో అద్భుతమైన మార్పు జరుగుతోంది. 1 బిలియన్‌కు పైగా మొబైల్ కనెక్షన్లు, యువతతో కూడిన టెక్-సావీ జనాభా ఉన్న భారతదేశం డిజిటల్ బ్యాంకింగ్ విప్లవానికి సిద్ధమై ఉంది. ఈరోజు వినియోగదారులు సంప్రదాయ బ్యాంకింగ్‌ను మాత్రమే కోరడం లేదు వారు వేగం, సరళత మరియు భద్రత కోరుతున్నారు, అది అంతా మొబైల్-ఫస్ట్ అనుభవంలో ఉండాలి. ఇదే కోటక్ 811 అందించేందుకు రూపొందించబడింది.

ఈ ప్రచార ప్రారంభ సందర్భంగా రోహిత్ భాసిన్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మరియు హెడ్ ప్రపోజిషన్లు, మాట్లాడుతూ "ఈ పరిణామానికి కేంద్రంగా, రణవీర్ సింగ్ ముఖ్యపాత్రలో కనిపించే ఓ ఉత్సాహభరితమైన ప్రచారం ఉంది. ఇది ఆధునిక బ్యాంకింగ్ అనుభూతిని చూపిస్తుంది: తేలికగా, వేగంగా, సాఫీగా. ఈ ప్రచారం యొక్క ప్రధాన సందేశం 'బ్యాంకింగ్ సో స్మూత్, ఇట్స్ మక్కన్' ఈ యాప్ వినియోగదారులకు ఇస్తున్న తడబాటు లేని అనుభవాన్ని, మరియు కొన్ని టాప్స్ లతో ఆర్థిక అవసరాలన్నింటినీ తీర్చగలదని తెలియజేస్తుంది." అన్నారు.

## హై రిస్క్ గర్భ ధారణకు అంకుర్ హాస్పిటల్ విశిష్ట సంరక్షణ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రస్తుత జీవనశైలి, పెరుగుతున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో అధిక ప్రమాదం కలిగిన గర్భధారణలు (హై-రిస్క్ ప్రెగ్నెన్సీలు) పెరిగిపోతున్నట్లు ప్రముఖ ప్రసూతి నిపుణులు డాక్టర్ నస్రీన్ అష్ఫాక్ తెలిపారు. అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్‌లోని ఆమె మాట్లాడుతూ, "ఈ తరహా గర్భధారణలలో తల్లి, శిశువు ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం ఉండే అవకాశముంది. ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణ, ఆధునిక వైద్య పద్ధతులు తప్పనిసరిగా మారాయి" అన్నారు. హైదరాబాద్ వంటి పట్టణాల్లో ఆలస్యంగా గర్భం దాల్చటం, మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ లాంటి జీవనశైలి వ్యాధులు అధికంగా ఉన్నాయని, ఇవి హై-రిస్క్ ప్రెగ్నెన్సీ రేటును పెంచుతున్నాయని ఆమె వివరించారు. తల్లి వయస్సు 35 ఏళ్లు మించినపుడు లేదా 17 ఏళ్లలోపు గర్భం దాల్చినపుడు మరింత జాగ్రత్త అవసరమని సూచించారు. అంకుర హాస్పిటల్‌లో ప్రత్యేకంగా రూపొందించిన హై-రిస్క్ ప్రెగ్నెన్సీ పథకం ద్వారా, ప్రతి తల్లికి వ్యక్తిగత పరిష్కారాలతో కూడిన పర్యవేక్షణ, అర్థవంతమైన చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ నస్రీన్ వివరించారు. ప్రత్యేక అల్ట్రాసౌండ్‌లు, పిండం ఎకో, బయోఫిజికల్ ప్రొఫైల్, ల్యాబ్ పరీక్షలు ద్వారా శిశువు అభివృద్ధిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ క్లిష్టతర పరిస్థితులను నిర్వహించేందుకు పెరినాటాలజిస్టులు, హై-రిస్క్ ప్రసూతి నర్సులు, పోషకాహార నిపుణులు, మానసిక వైద్య నిపుణులు, నియోనాటాలజిస్టులతో కూడిన బృందం అందుబాటులో ఉందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం నవరాజ శిశు వు సంరక్షణ కేంద్రం, ఐసీయూ వంటి ఆధునిక సదుపాయాలున్నాయని వెల్లడించారు. "ముందస్తు జాగ్రత్తలు, పర్యవేక్షణతో ప్రతి తల్లి సురక్షితంగా, నమ్మకంగా మాతృత్వ ప్రయాణాన్ని కొనసాగించవచ్చు. మేము అందిస్తున్న వైద్య, భావోద్వేగ మద్దతుతో తల్లులు ఆరోగ్యంగా ప్రసవించేలా సహకరిస్తాం," అని డాక్టర్ నస్రీన్ స్పష్టం చేశారు.

## మంత్రి కోమటిరెడ్డికి సంరెడ్డి భుజంగరెడ్డి శుభాకాంక్షలు




వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కి హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి శుభా కాంక్షలు తెలిపారు. మంత్రి పుట్టిన రోజును పురస్కరించుకొని బంజారా హిల్స్‌లోని మంత్రి నివాసానికి వెళ్లిన సంరెడ్డి భుజంగరెడ్డి, బద్దూరి గోవర్ధనరెడ్డి తదితరులు మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని శుక్రవారం మధ్యాహ్నం (24-05-2025) నిర్వహించడం జరుగుతుందనీ టి పి సి సి క్యాంపియన్ ఛాంపియన్ కమిటీ చైర్మన్. మాజీ ఎంపీ , ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ శుక్రవారం ప్రకటనలు తెలిపారు.సమావేశానికి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి , జిల్లా పరిశీలకులు శివసేన రెడ్డి హాజరవుతున్నారనీ పేర్కొన్నారు. సహకరించారు వన్ కన్వెన్షన్ హాల్లో (ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ పక్కన) మధ్యాహ్నం 2 గంటల కు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా తప్పక హాజరు కాగలరని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు.

# ఓంకార్ నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలి

## యంసిపీఐ (యు ) కార్యవర్గ సభ్యులు ధర్నా



మియాపూర్,మేజర్ న్యూస్ : ఓంకార్ నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని జోనల్ కార్యాలయం ముందు యంసిపీఐ (యు ) మియాపూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు జి.లలితా అధ్యక్షతన శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో యంసిపీఐ( యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ లో వెనుకబడిన వర్గాలు నిరుపేదలు గత 25 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని ఆసౌకర్యాలతో ఎలాంటి మౌలిక సదుపాయ లేకుండా గుంతలు తొవ్వుకొని నీరు త్రాగి అనారోగ్య బారిన పడుతున్నారని ఐనా కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు హైటెక్ సిటీకి ఆమడ దూరంలో ఉన్న ఈ పేద ప్రజలకు పట్టించుకొనే నాధుడు లేకుండా పోయారు. స్థానిక కార్పొరేటర్ పేద ప్రజల ఓట్లు అవసరమే తప్ప వాళ్ళ అభివృఎద్ధికి ఎలాంటి చర్య తీసుకోకుండా బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. నాయనమ్మ కుంట చెరువు అభివృఎద్ధి పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని చెబుతూ చెరువు కట్టను తమ ఇష్టానుసారంగా మలువుతూ పక్కనే ఉన్న ఆక్రమణదారులకు వంత పాడుతూ వారికి అనుకూలంగా చెరువు కట్టను మలువులు తిప్పడంతో పేద ప్రకజలకు శాపంగా మారిందని భారీ గా మట్టి ఎత్తు పోయడంతో పక్కనే ఉన్న ఓంకార్ నగర్ లో వర్షం వచ్చినా మునిగిపోయి ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయని అన్నారు.ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఓంకార్ నగర్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించకుండా చెరువు కట్ట ఎత్తు పెంచడం వలన ఇవన్నీ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.ఈ సమస్యలపై పలు మార్లు కార్పొరేటర్, అధికారుల దృఎష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని అన్నారు.ఈ విషయంపై చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ ని కలిసి సమస్య వివరించగా వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలోయం సి పి ఐ( యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, పార్టీ గ్రేటర్ నాయకులు అంగడి పుష్ప, దీ విమల, డివిజన్ నాయకులు శివాని, జంగయ్య, ఇషాక్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# త్వరలో కమలానగర్, ఆంధ్రకేసరినగర్‌లో పర్యటిస్తా

## కాలనీల వాసులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్, ఆంధ్రకేసరినగర్, పరిసర ప్రాంత కాలనీల వాసులు కాలనీల సమస్యల పై ఎల్బీనగర్ శాసపసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంఆ కలిశారు. తామంతా గత 40 సంవత్సరాలుగా అట్టి కాలనీలలో వేల సంఖ్యలో ఇండ్లు కట్టుకొని జీవిస్తున్నామని, ఇటీవల ఒక ప్రైవేట్ వ్యక్తి అట్టి స్థలాలు మావి అంటు ఆర్‌డిఓ కార్యాలయంలో కేసు వేయడం జరిగిందని, దానికి ఆర్‌డిఓ స్టేటస్ కో ఇవ్వడం జరిగిందని కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఆర్‌డిఓకు ఫోన్ చేసి వీరంతా 40 సంవత్సరాలుగా ఇండ్లు కొట్టుకొని ఉంటున్నారని, బ్యాంకులు లోన్‌లు కూడా ఇచ్చాయని, వారు ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని, ఎవరో ఇట్టి స్థలాలను కబ్జా పెట్టాలనే దురుద్దేశ్యంతో తమరిని తప్పు దోవ పట్టించారని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరూ ఆంధోళన చెందవద్దని, త్వరలో కాలనీలలో పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని వినతి

## సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తాం : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని,ఆంధ్రప్రదేశ్ లో గల సైనిక్ స్కూల్ లలో తెలంగాణ విద్యార్థులకు స్థానికత ను కల్పించాలని కోరుతూ సైనిక్ స్కూల్ తెలంగాణ విద్యార్థుల తరవున క్రాంతి కీన్ ఫౌండేషన్ వారు శుక్రవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ను హైదరాబాద్ రాజ్ భవన్ రోడ్ లో గల దిల్ కుషా హౌస్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతి కీన్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ తాము విద్యార్థుల తరవున అందించిన వినతి పత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాబోయే సంవత్సరం లోపు తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసే విధంగా కృఎషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గతంలో కూడా కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ ను కూడా డిల్లీ వెళ్లి కలిశామని వారు కూడా స్పందించి తెలంగాణ కు సైనిక్ స్కూల్ ఇచ్చే విధంగా కృఎషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు లను కూడా కలిసి వినతి పత్రం అందజేసిన అనంతరం క్రాంతి కీన్ సంస్థలో చదువుతున్న 50మంది విద్యార్థులు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు,ముఖ్యంగా 300 ల మార్కులకు గాను 291,287,287,284,281 మార్కులు సాధించిన విద్యార్థులు క్రాంతి కీన్ సంస్థ విద్యార్థులు కావడంతో కేంద్ర మంత్రి షీల్డులు బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపల్ కల్యాణి , పీఎస్ఆర్. క్రాంతి , లావణ్య , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# దేశం కోసం ప్రాణాలు అర్పిస్తాం

## సాయిప్రసాద్ గౌడ్, బౌద్ధనగర్ బీజేపీ అధ్యక్షులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా మన దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మరియు త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ వారికి సంఘీభావంగా సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్ట నుండి తిరంగా ర్యాలీ నిర్వహించారు. యుద్ధంలో మరణించిన సైనికులకు నివాళులర్పిస్తూ పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన రీతిలో బుద్ధి చెప్పి ప్రపంచ దేశాల మన్ననలను పొందిన మన సైనిక సిబ్బందికి మన భారత ప్రధాని నరేంద్ర మోడీకి అభినందనలు తెలియజేస్తూ సెల్యూట్ ఫర్ ఆర్మీ కార్యక్రమంలో భాగంగా పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని బౌద్ధనగర్ డివిజన్‌కు సంబంధించి సంఘీభావంగా అన్ని వర్గాల ప్రజలు యువత మహిళలు పలు సంఘాలు కార్మికులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, వి.ఎస్. రాజు, దత్తు, లడ్డు, సంపత్ శ్యామ్, సినిమా రాజు, సత్తి, జయంత్, సాయి, రాజ్‌కుమార్, తదితర బస్తీవాసులు పాల్గొన్నారు.

# వైట్ టీ షర్ట్ శిక్షణ శిబిరానికి హాజరైన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు యూత్ కాంగ్రెస్ నేతల వైట్ టీ షర్ట్ శిక్షణ శిబిరానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్, మల్కాజ్ గిరి జిల్లా కీసర బాలవికాస కేంద్రంలో వైట్ టీ షర్ట్ శిక్షణ శిబిరాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రారంభించిన ఈ వైట్ టీ షర్ట్ కార్యక్రమం అద్భుతమని అన్నారు. దీని ద్వారా బిజెపి ప్రభుత్వానికి భంగపాటు తప్పదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ నేతలు రాష్ట్రమంతటా ప్రతి మూలకు తీసుకు వెళ్లాలని కోరారు. జాతీయ యువజన కాంగ్రెస్ నాయకులు మనీష్ శర్మ , మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి , మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్ , జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రావణ్ రావు , ఖైరతాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనీష్ గంగపుత్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనీష్ గంగపుత్ర మాట్లాడుతూ.. వైట్ టీ షర్ట్ కార్యక్రమం యూత్ కాంగ్రెస్ నేతలకు విష నిర్దేశకంగా ఉపయో



గపడుతుందన్నారు. అసమానతలు లేని సమాజాన్ని చూడడమే రాహుల్ గాంధీ ముఖ్య ఉద్దేశం అన్నారు. మోడీ అసంబద్ధ విధానాలతో పేదరికం, అసమానత్వం అదుపు లేకుండా పెరిగిపోతుందని ఎద్దేవా చేశారు. వైట్ టీ షర్టు ఉద్యమం బిజెపి పట్టణానికి కారణం అవుతుందని ఆయన పేర్కొన్నారు.



# సీవరేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు

మలక్‌పేట్, మేజర్‌న్యూస్ : మలక్‌పేట్ కాన్స్టెన్సీ అజాంపుర డివిజన్లోని చంచల్ గూడ లో గల అన్వార్ ఖాన్ జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్ నుంచి తలెత్తుతున్న సివరేజ్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మలక్పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. జలమండలి చంచల్గూడా లైన్ ఇన్స్పెక్టర్ మక్బూల్, కాంట్రాక్టర్ అతుల్ కుమార్ తో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు వీలైనంత త్వరలో పైప్ లైన్ పనులు పూర్తిచ ేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ మల్లికార్జున్, ఏఐఎం నాయకులు మోహియుద్దీన్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ప్రకృతి ఆరోగ్య మహాసభను విజయవంతం చేద్దాం



ఎర్రగడ్డ...మేజర్‌న్యూస్..ప్రజలకు ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే క్రమంలో చేపడుతున్న ప్రకృతి ఆరోగ్య మహాసభను మనమందరము కలిసి విజయవంతం చేయాల్సిన అవసరముందని విద్యుత్ శాఖ యూనియన్ నాయకులు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ కళ్యెం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలో గల గౌతంపురి కాలనీ పార్క్‌లో సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ప్రతినిధులతో కలిసి కళ్యెం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ సమాజం అనారోగ్యం నుండి బయటపడడానికి చెందుతున్న ఆవేదనను గమనిస్తు మెడికల్ మాఫియా రెచ్చిపోతుంది ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలకు అడ్డుకట్ట వేయాలన్న సంకల్పముతో సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ముందుకు రావడం సంతోషాన్ని కల్గిస్తుంది. కేంద్రం ఆద్వర్యంలో ఆరోగ్య పరంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడంలో ఆసక్తి ఉన్న వారి సహకారం తీసుకొని గత 40 రోజుల నుండి ఆరోగ్య దీక్షలు నిర్వహించారు. ఇందులో మానవ సమాజానికి ఆహార నియమాలు, యోగ కార్యాలను ప్రచారం చేస్తు ఎంతో మంది మన్ననలు పొందారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఓయూ ఇంజనీరింగ్ కాలేజి ఈసీఇ విభాగం ఆడిటోరియంలో ఈ నెల 25న నిర్వహించ తలపెట్టన ప్రకృతి ఆరోగ్య మహాసభలో అధిక శాతం ప్రజలు హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నీరా కేఫ్ టెండర్లను నిలిపివేయాలి

★ గీత కార్పోరేషన్ ద్వారనే నీర కేప్ నిర్వహించాలి

★ గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :నీరా కేఫ్ టెండర్లను వెంటనే నిలిపి వేయాలని,గీత కార్పోరేషన్ ద్వారనే నీరా కేప్ నిర్వహించాలని గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఐక్య సాధన సమితి నేతలతో కలిసి రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడారు. నిరుపేద గీత వృాఎత్తిదారులకు ఉపాధి కల్పించాలని,గీత కార్పోరేషన్ ద్వారా వచ్చిన ఆదాయంతో గీతన్నల సంక్షేమాన్ని చేపట్టాలని కోరారు.పాడి పరిశ్రమ మాదిరిగా నీరా పరిశ్రమను అబివృాఎద్ధి చేసే విధంగా ఒక సమగ్ర విదానం రూపొందించి ముందుకు పోవాలన్నారు.కల్లుగీత వృాఎత్తికి గీత వృాఎత్తిదారులకు గీత కార్పోరేషన్ ద్వారా ఉజ్వలమైన దారి వేసిన వారవుతారని అన్నారు. ఈ విషయంలో గౌడ కల్లుగీత సంఘాలతో ప్రభుత్వం వెంటేనే సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. అప్పటివరకు నీరా కేప్ టెండర్లు నిలివేయలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీరా కేఫ్ టెండర్లు పిలిచే ముందు గౌడ కల్లుగీత సంఘాలను కనీసం సంప్రదించకుండ ముందుకు పోవడం బాదకరమని అన్నారు. ఈ వేలం వేయడం ద్వారా ఏ ఒక్క సామాన్య గీతా వృాఎత్తిదారుడికి కానీ గౌడ సామాజిక వర్గానికి కానీ ఒరిగేది ఏమి లేదని వెల్లడించారు.నిజమైన వృాఎత్తిదారులకు న్యాయం జరగాలి అంటే గీత కార్పోరేషన్ ద్వారనే నీరా కేప్ నిర్వహణ జరగేల కృాఎషి చేయాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.నీరా కేప్ నడిపే సమగ్ర సమర్ధత కల్లుగీత కార్పోరేషన్ కు ఉన్నదని తెలిపారు. గతంలో బాగ్యనగర్‌నీరా సొసైటి 1993-94 కాలంలో సమర్ధంగా నడిపిన చరిత్ర ఉన్నదని గుర్తు చేశారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో నెక్లెస్ రోడ్ లో నిర్మితమైన నీరా భవనం అందుబాటులోకి రావడం వల్ల అద్బుతంగా గీత కార్పోరేషన్ ద్వారా నడిఫే యంత్రంగం ప్రస్తుతం ఉందని చెప్పారు.నీరా సేకరణ కోసం ఇప్పటికే నందనం, చరికొండ, సర్వేల్ మరియు మునిపల్లి ప్రాంతాల్లో నీరా ప్రాసెసింగ్ మరియు సేకరణ కేంద్రాలు అందుబాటు లోకి వచ్చి ఉన్నాయని అన్నారు.కెరళ రాష్ట్రం మాదిరిగా నీరా బోర్డులు ఏర్పాటు చేసి గీత కార్పోరేషన్ ధ్వారనే నిర్వహించే విదంగా చూడాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వం వునరాలోచన చేయాలని అంబాల నారాయణ గౌడ్ ప్రభుత్వానికి హితోపదేశం చేశారు

# ప్లే గ్రౌండ్ పూర్తి అభివృద్ధికి చర్యలు తీసుకోండి : డీసికి అఖిల పక్ష నేతలు విజ్ఞప్తి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని ఎస్‌పీఆర్‌హిల్స్‌లో గల ప్లే గ్రౌండ్ ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష పార్టీల నేతలు జీహెచ్‌ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమీషనర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీపిఎం పార్టీ నేతలు సాయి శేషగిరి రావు, బాలయ్య, బీఆర్ఎస్ పార్టీ నేత వినోద్ కుమార్ గౌడ్, బీజేపి నాయకురాలు సుప్రియా గౌడ్, బీఎస్పీ నుండి వెంకటేశ్వర రావు శుక్రవారం యూసుఫ్‌గుడాలోని మున్సిపల్ శాఖ కార్యాలయంలో డీసి జకియా సుల్తానను కలిసి క్వారీ గుట్టలుగా ఉన్న ఈ స్థలం కొంత అభివృద్ధి చెందినా ఎన్నో సమస్యలు ఉన్నాయి. భద్రత చర్యలు లేని కారణంగా కార్లు, డీసీఎం లాంటి వాహనాలకు పార్కింగ్ స్పాట్‌గా, రాత్రి అయిందంటే మందు బాబులకు గంజాయి సేవించే వారికి అడ్డగా మారుతుంది. ఈ స్థలం పరిరక్షణలో భాగంగా వెంటనే ఫెన్సింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటు అలాగే చెట్లు నాటడం లాంటి ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఉదయం సాయంత్రం స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునే విధంగా ప్లే గ్రౌండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తు వారు డీసికి వినతి పత్రం అందజేశారు.

# రసాయనిక ఎరువుల వినియోగంతో నేల సాంద్రతకు ప్రమాదం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 23 )రసాయనిక ఎరువుల వినియోగంతో నేల సాంద్రత దెబ్బతింటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు నిర్మల, స్వప్న శ్రీ, సుచరితాదేవి లు చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు మండలంలోని మంగళపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణకు జీవామృతం వర్మి కంపోస్ట్ నీంటెక్ వంటి సేంద్రీయ మార్గాలే పరిష్కారమని వారు పేర్కొన్నారు.ఆధునిక వంగడాలు సాగు చేయాలని నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. రాయితీపై ప్రభుత్వం అందించే విత్తనాలు, సబ్సిడీ యంత్రాలు ట్రాక్టర్, డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కల్పించారు. నీటి ఎద్దడి నివారణకు బిందు, తుంపర సేద్యం ద్వారా నీటిని ఆదా చేయవచ్చునని వారు చెప్పారు.మొక్కజొన్న, కంది, జొన్న, శనగ లాంటి పంటలు సేద్యం చేసుకుని రైతులు అధిక లాభాలు పొందాలని వారు పేర్కొన్నారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు విత్తనాల రసీదులు భద్రంగా ఉంచుకోవడం ద్వారా పంట నష్టపరిహారానికి దోహదపడతాయని వారు సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, విస్తరణ అధికారి కేదర్, రైతు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంరక్షణకై ప్రత్యేక చట్టం అవసరం లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :: తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపుల నేపథ్యంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలంటూ లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి పొన్నం రవీందర్, జాతీయ అధ్యక్షుడు కృాఎష్ణస్వామి నేతృాఎత్వంలో న్యాయవాదుల బృాఎందం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. న్యాయవాదులు న్యాయవ్యవస్థలో మూలస్తంభాలుగా ఉన్నా వారిపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న దిశగా ఉన్నాయన్నారు. న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తక్షణం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు మధ్యస్థంగా వ్యవహరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరంజాతీయ అధ్యక్షుడు కృాఎష్ణస్వామి మాట్లాడుతూ.. ఇది కేవలం న్యాయవాదుల కోసం మాత్రమే కాదు, న్యాయ వ్యవస్థను మెరుగుపరచడానికి, ప్రజలకు న్యాయం అందే మార్గాన్ని రక్షించడానికీ చేపట్టిన ఉద్యమం అని వివరించారు. ఈ రిపసెంటేషన్ కార్యక్రమంలో కృాఎష్ణ, శ్రీకాంత్, రాజ్ కుమార్, వివిధ రాష్ట్రాలకు చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు...



మణికొండ మేజర్ న్యూస్ (మే 23): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని శుక్రవారం బాపుహిల్స్ కాలనీ నందు ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారు ఎర్రోళ్ల రాధిక ప్లాట్ నందు కమీషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ అధికారి శివసాయి, మేనేజర్ శ్రీధర్, గృహనిర్మాణ ఏ.ఈ. ఇబ్రహీం, వార్డు అధికారులు రాజేశ్, బిల్ కలెక్టర్ వర్మ, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం...



మణికొండ మేజర్ న్యూస్ (మే 23): అమృత్ మిత్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా ఉమోన్ ఫర్ ట్రీస్ కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ పలువురు మహిళలలో కలిసి ఇబ్రహీం బాగ్ చెరువుకి ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ మహిళా సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని మహిళల ద్వారా మొక్కలు నాటుట మరియు సంరక్షణ అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, టిఎంసి లక్ష్మి, డిప్యూటి ఈఈ. శివససాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.